బండారుకు అభినందనల వెల్లువ

- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర - పరవాడ: మాడుగుల ఎమ్మెల్యేగా గెలుపొందిన బండారు సత్యనారాయణ మూర్తిని కూటమి నాయకులు, కార్యకర్తలు అభినందనలతో ముంచెత్తారు. పూలదండలు, బొకేలతో వెన్నెలపాలెం ఆయన నివాసం వద్దకు చేరుకుని కోలాహలం చేశారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైల సన్యాసి రావు మాస్టర్, వియ్యపు చిన్న, పైల చినక్కునాయుడు, పైల బుజ్జి, కూండ్రపు సోమునాయుడు, పైల కృష్ణ, వర్రిచంద్రశేఖర్, పైల నర్సింగరావు, పైల అప్పి, సారిపల్లి జోగునాయుడు, పాతరవల్లి రమణ, మొల్లి బాలాజీ, షేక్ మదీనా, తేలు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా మాడుగుల నుంచి వెన్నెలపాలెం వస్తున్న బండారుకు వీరంతా ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో పెదముషిడివాడలో బందం వెంకటరమణ తదితరులు బండారుకు అభినందనలు తెలిపారు.

ట్రైనీ డీఎస్పీ భవ్య రెడ్డికి ఎస్పీ అభినందన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి:. జిల్లాలో లా అండ్ ఆర్డర్‌లో శిక్షణ పూర్తి చేసుకొని గ్రే హౌండ్స్‌లో శిక్షణ పొందేందుకు వెళ్తున్న ట్రైన్ డీఎస్పీ భవ్య రెడ్డిని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అభినందించి సత్కరించారు. 2022లో ఏపీపీఎస్ పరీక్షలో ఉత్తీర్ణులై డీఎస్పీగా భవ్య రెడ్డి ఎంపికై పిటిసి అనంతపూర్‌లో శిక్షణ పొంది, ఫీల్డ్‌లో శిక్షణ పొందేందుకు అనకాపల్లి జిల్లాకు కేటాయించబడ్డారు. అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, ఎలమంచిలి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ నుండి ఎస్.హెచ్.ఓ, సీఐ అనకాపల్లి డి.ఎస్.పి చేసే విధులలో శిక్షణ పొంది, విధి నిర్వహణలో ఎన్ఫోర్స్మెంట్ కేసులు, అదేవిధంగా 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బందోబస్తు విధులు అంకితభావం, నిబద్ధతతో సమర్థవంతంగా ఏ విధంగా నిర్వహించాలో శిక్షణ పొందారు. అనకాపల్లి, పరవాడ సబ్ డివిజన్ అధికారుల మార్గనిర్దేశంలో జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు సూచనలు, సలహాలతో కేసుల దర్యాప్తులో ప్రావీణ్యం సాధించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఇతర అధికారులు ట్రైనీ డీఎస్పీని అభినందించారు.

పాలీసెట్ కౌన్సిలింగ్, ధ్రువపత్రాల పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రేబాక పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న పాలిసెట్ కౌన్సిలింగ్లో ఆఖరి రోజు గురువారం 1,08,001వ ర్యాంక్ నుండి ఆఖరి ర్యాంకు వరకు ధ్రువపత్రాల పరిశీలన కొనసాగింది. 132 విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించి ఐ.సి.ఆర్ పత్రాలను అందజేసినట్లు ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ ఆఫ్ హెల్ప్ లైన్ సెంటర్ ఐ.వి.ఎస్. ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. 92 మంది బాలురు, 40 మంది బాలికలు హాజరైనట్లు తెలిపారు. 7వతేదీ నుండి 10వ తేది వరకు వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జూన్ 11న వెబ్ ఆప్షన్స్ మార్పులు చేసుకోవచ్చు అని, విద్యార్థులు appolycet.nic.in పోర్టల్‌లో లాగిన్ అయి వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చు అన్నారు. అవగాహన లేని వారు హెల్ప్ లైన్ సెంటర్ ఉపయోగించుకోవాలన్నారు. వివరాలకు సిస్టం అడ్మినిస్ట్రేటర్ 8142802794ని సంప్రదించాలని కోరారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

విశాలంధ్ర - అచ్యుతాపురం: స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు గురువారం ఆఖరి రోజు జరుగుచున్న కార్యక్రమానికి రిసోర్స్పర్సన్ కె.బాబురావు (మాస్టర్ ఆఫ్ సైన్స్) పిల్లలకు ఇంగ్లీషు పాఠం చెప్తూ గ్రూప్ డిస్కషన్ చేయించారు. ఈ గ్రూప్ డిస్కషన్ చేయడం వలన ఒకరి నుండి ఒకరికి తెలియని విషయాలు తెలుసుకుంటారన్నారు. స్థానిక లైబ్రేరియన్ డి.కోటేశ్వ రరావు మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం 24 రోజుల్లో పిల్లలకు వివిధ రకములైన పోటీ కార్యక్రమాలను నిర్వహించామని, వారందరికీ శుక్రవారం ఉదయం అధికారులచే బహుమతులు అందజేస్తామని తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులు, ఏఈలతో సమావేశం

విశాలాంధ్ర - పాయకరావుపేట: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల ఏఈలతో ఈవోపీఆర్డి చంద్రశేఖర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల్లో పారిశుధ్యం, వీధిలైట్లు, రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకుల శుభ్రం, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తదితర వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు

ఆశయ సాధనకు కృషి చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: సీపీఐ పార్టీ అగ్రనేత, పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఆశయాల సాధనకు కోసం పోరాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు పిలుపునిచ్చారు. చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతి సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజాన దొరబాబు మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో జమీందారీ కుటుంబంలో జన్మించిన చంద్ర రాజేశ్వరరావు తన వందల ఎకరాల భూములు పేదలకు ఉచితంగా పంచిపెట్టిన గొప్ప త్యాగశీలి అని అన్నారు. పేదల పక్షాన నిలబడి జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించిన చంద్ర రాజేశ్వరరావు పేదల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్పనాయకుడు రాజేశ్వరరావు వారసులుగా సిపిఐ కార్యకర్తలు పని చేయాలని కోరారు. కుల, మత, ప్రాంతీయాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించే గొప్ప వారసత్వం మనకు అందించారని అన్నారు. పేదల పక్షాన నిలబడి పోరాటం చేయడమే కమ్యూనిస్టుల కర్తవ్యమని అన్నారు. పాలకులకు చిత్తశుద్ధి లోపించి, అహంకారం పెరిగితే ప్రజలు బుద్ధి చెప్తుతారని అధికారంలో ఉన్న వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి అప్పలరాజు, నాయకులు సత్యనారాయణ, సత్తిబాబు, పోతురాజు, రమణ, సూరిబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కులాచారాలను కాపాడుకుందాం

సనాతన ధర్మాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర - యలమంచిలి: మండలంలోని కులానికో ఆచారం ఉంటుందని, ఆ కులాచారాలను కాపాడుకోవాలని, సనాతన ధర్మాన్ని రక్షించుకోవాలని సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా మహిళా సమన్వయ ప్రముఖ వి.రంగారావు అన్నారు. యలమంచిలి పరధిలో సుబ్రహ్మణ్య కాలనీ రామాలయంలో మండల సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 నుండి 25 వరకు ఇంటింటా ధర్మ ప్రకారం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని, ప్రతి గ్రామంలో దేవాలయం కేంద్రంగా వారం వారం భజన, ఏకాదశి నగర సంకీర్తన, ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి, జరుగుతూ ఉండాలని తెలిపారు. తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాల్గనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఖండకొల్లి అప్పారావు, మండల కన్వీనరచ రాజాన సత్యనారాయణ, రాజాన సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు వేగి నాయుడు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. శిబిరంలో గురువారం విద్యార్థులకు పుస్తక పఠనం, డైరీ రాయించటం నేర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఏ.సీతారామయ్య విద్యార్థులకు కథలు, హిందీ గ్రామర్ నేర్పించారు. భగవద్గీత పోటీలు ఏర్పాటు చేశారు. దీనికి న్యాయ నిర్ణేతలుగా వై.అచ్యుతరావు, యోగా మాస్టారు, ఎన్.టి.సీతారామమూర్తి వ్యవహరించారు. వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు శుక్రవారం బహుమతులు పంపిణీ చేయనున్నట్లు గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు తెలిపారు.

గంటాకు శుభాకాంక్షలు తెలిపిన పుప్పాల

విశాలాంధ్ర - వి.మాడుగుల: భీమిలి టీడీపీ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన గంటా శ్రీనివాసరావును గురువారం ఉదయం మాడుగుల టీడీపీ సీనియర్ నాయకులు మోదకొండమ్మ ఆలయం చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాడుగుల టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ పుప్పాల రమేష్ కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రానున్న కాలంలో మరెన్నో పదవులు చేపట్టాలని వారు కోరారు. అలాగే జూన్ 18వ తేదీన జరిగే మాడుగుల మోదకొండమ్మ జాతరకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. తప్పకుండా వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుంటాను అని అన్నారని పుప్పాల అప్పలరాజు తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - పరవాడ: పెదముషిడివాడ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద ముషిడివాడ, విజయరాంపురం, గండివానిపాలెం, లంకెలపాలెం, లంకెలపాలెం పారిశ్రామిక ప్రాంతం, గొన్నవానిపాలెం, ఇ.మర్రి పాలెం, కన్నూరు, మంత్రిపాలెం ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

పప్పలని కలిసిన ఎమ్మెల్యే సుందరపు

విశాలాంధ్ర - యలమంచిలి: టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావుని దిమిలి గ్రామంలో ఆయన నివాసంలో యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనపరెడ్డి శ్రీను, మోటూరు శ్రీవాణి, తెలుగు దేశం పార్టీ రాంపల్లి మండల అధ్యక్షులు దిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పంచకర్లకు కూటమి నేతలు అభినందన

విశాలాంధ్ర - పరవాడ: పెందుర్తి నియోజకవర్గం నుంచి ఘన విజయం సాధించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబుని పరవాడ మండలం ఈ.భోనంగి పంచాయతీ కూటమి నాయకులు, కార్యకర్తలు గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బొకేలు అందజేసి పంచకర్లకు అభినందనలు తెలిపారు. జనసేన మండల పార్టీ అధ్యక్షుడు, ఈ.భోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు, నాయకులు బుగిడి రామగోవిందరావు, మేడిశెట్టి వెంకటరమణ, బొద్దపు అరుజన్ నరసింగరావు, బొండా తారక రమేష్‌కుమార్, మేడిశెట్టి యుగంధర్, రాయి నీలబాబు, బొద్దపు చిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విజయకుమార్‌ని కలిసిన పూడిమడక జనసేన నాయకులు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన సుందరపు విజయకుమార్‌ను పూడిమడక జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి యజేశారు. గురువారం పూడిమడక జనసేన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేరుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 100 బైక్‌లతో జనసేన సైనికులు ర్యాలీగా వెళ్లి సుందరపు విజయకుమార్ నివా సంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దివ్యాంగుల భవిష్యత్తుకు భవిత కేంద్రాలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: దివ్యాంగుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం భవిత కేంద్రాలు ఏర్పాటు చేసిందని మండల విద్యాశాఖ అధికారి సిఆర్‌కె దేవరాయల్ అన్నారు. గురువారం మండలంలో జరుగుతున్న దివ్యాంగుల సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు గల దివ్యాంగులను పాఠశాలలో చేర్పించాలన్నారు. భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు ఉచితంగా అనేక సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఐఈఆర్‌పిలు జగదాంబ, శైలిజ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఇటీవల జరిగిన సార్వత్రికల్లో ఎన్నికల్లో మాడుగుల ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యనారాయణ మూర్తి అఖండ మెజారిటీతో గెలిపించినందుకు మాడుగుల జనసేన పార్టీ, గ్రామ కమిటీ సభ్యులు జనసైనికులు, జనసేన ఉమ్మడివిశాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి రోబ్బ మహేష్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఉపాధి గ్రామీణ కూలీలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.

మున్సిపల్ స్థలాల ఆక్రమణ,

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోండి



విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లా కేంద్రంలో గల జోనల్ కమిషనర్ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి

జోనల్ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలి

పి.ఎస్.అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కోట్లాది రూపాయల విలువైన మున్సిపల్ స్థలాల కబ్జదారులకు ప్రస్తుత అనకాపల్లి పట్టణం జోనల్ కమిషనర్ కార్యాలయంలోని కొందరు సిబ్బంది, ముఖ్యంగా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మద్దతు ఇస్తూ, దగ్గరి వుండి మరి అక్రమ కట్టడాలు కట్టిస్తున్నారని, భు కబ్జాదా రులను కాపాడదానికి చివరికి కోర్టులకు సహితం తప్పుడు సమాచారం ఇచ్చే స్థితికి దిగజారిపోయారని ఆరోపించారు.

ఎల్ఐజి క్వార్టర్ స్థలాల ఆక్రమణ

దిగువస్థాయి ఆర్థిక వర్గాల కోసం కట్టిన ఇళ్ళను "లోవర్ ఇన్కం గ్రూప్" ఇళ్లు అంటారని, రెండున్నర సెంట్ల స్థలంలో ఎల్ఐజి ఇళ్ళను గృహ నిర్మాణ శాఖ కడుతుందని, అనకాపల్లి పట్టణం, గాంధీనగరం, మిరియాల కాలనీలో ఈ స్కీం కింద కట్టిన మున్సిపల్ ఉద్యోగుల క్వార్టర్స్ వున్న విషయం కూడా మీకు తెలుసు అని, రెండున్నర సెంట్లు ఇంటి స్థలం ఎల్ఐజి ఇంటి డోర్ నెంబరు చూపించి మొత్తం 13 సెంట్ల మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేశారన్నారు. గత ప్రభుత్వపు అధికార పార్టీ నాయకులు ఈ ఆక్రమణ చేస్తే, అందులో భవన నిర్మాణానికి జోనల్ కమిషనర్ అధికారులు అనుమతులు ఇచ్చారని, భు కబ్జాదారులని కాపాడేందుకు, జీవీఎంసీ కమీషనర్ లోకాయుక్తకు తప్పుడు సమాచారం ఇస్తున్నారన్నారు.

మున్సివల్ స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జీవీఎంసీ కమీషనర్, అనకాపల్లి జిల్లా కలెక్టర్లతో మాట్లాడి పారదర్శకమైన విచారణ జరిపించాలని కొణతాల రామకృష్ణను కోరారు.

దుష్పరిపాలనపై ప్రజాగ్రహం

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ

విశాలాంధ్ర - పరవాడ: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజలపై వేసిన భారాలు, విచ్చలవిడి అవినీతి, అరాచక పాలన, నిరంకుశ విధానాల పట్ల ప్రజాగ్రహం వ్యక్తమైందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ పోటీ చేసిన ఆరు పార్లమెంటు స్థానాల్లో మూడు స్థానాలను ఓడించడం రాష్ట్రానికి కేంద్రం చేసిన ద్రోహానికి ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇండియా కూటమి పార్టీలకు ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, పార్టీలు పెందుర్తి నియోజకవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సింహాచలం దేవస్థానం పంచ గ్రామాల సమస్య పరిష్కా రంతో పాటు తాడి, మూల స్వయంభూవరం, స్వామినాయుడుపాలెం గ్రామాలు తరలించడానికి చర్యలు తీసుకోవాలని, ఫార్మా కాలుష్యం, ఎన్టీపీసీ కాలుష్యం, బొగ్గు, బూడిద లారీల సమస్యల పరిష్కారానికి, రోడ్ల నిర్మాణం, గ్రామాల అభివృద్ధికి, ముత్యాలమ్మపాలెం మత్స్య కారులకు ఉపాధి కల్పన, ల్యాండ్ పూలింగ్‌లో భూములు తీసుకున్న రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. ఫార్మా, ఎన్టీపిసి నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించడానికి నూతన ప్రభుత్వం కృషి చేయాలని గనిశెట్టి కోరారు.

నోటీసు

మహారాజశ్రీ యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. 207/2015

పప్పుల భగవతి తల్లి.... వాది

And:

పూటకోట చినఈశ్వరరావు (died)
మరియు వగైరాలు ....ప్రతివాదులు

To,

9వ ప్రతివాది:

కలగాని రాధిక w/o కె.శ్రీనివాసరావు అలియాస్, తిరుమల టాప్ ఫ్లోర్-3 శ్రీ అంబికా నివాస్, సున్నపు వీధి, కొత్త రోడ్డు దగ్గర, విశాఖపట్నం.

10వ ప్రతివాది

కలిగట్ల దేవి కృపారాణి అలియాస్ దేవిక w/o కె.రాము అలియాస్ శ్రీను, శ్రీ అంబికా నివాస్, సున్నపు వీధి, టౌన్ కొత్తరోడ్డు దగ్గర, విశాఖపట్నం.

యిందుమూలంగా తెలియజేయునది. ఏమనగా పై నెంబరు దావాల్లో మీ హాజరు నిమిత్తం తే 19-6-2024దీన వాయిదా అయి వున్నది. కావున పై తేదీన, ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టులో మీరు స్వయంగా గాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరుకావాల్సిందిగా తెలియజేయడం అయినది. మీరు హాజరు కానియెడల మీ పరోక్షంలో పై నెంబరు దావా తీర్మానించబడునని తెలియజేయడం అయినది.

అనకాపల్లి
6-6-2024

ఎ.వి.ఎస్.భవానిప్రసాద్
అడ్వకేట్, అనకాపల్లి
9939328366